WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1
సంచిక:24
శుక్రవారం,
27.09.2024



## మూసీ ప్రక్షాళన షురూ

- పరీవాహక ప్రాంతాల్లో సర్వే స్టార్ట్
- రివర్ బెడ్‌లోని భవనాలకు మార్కింగ్
- నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- పరిహారం చెల్లించాకే కూల్చివేతలు చేపడతాం
- భారీ పోలీసు బందోబస్తు మధ్య సర్వే
- ఆందోళనకు దిగిన బాధిత ప్రజలు

**వారధి, స్టేట్ బ్యూరో:**

మూసీ ప్రక్షాళన దిశగా అధికార యంత్రాంగం కసరత్తు వేగవంతం చేసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో సర్వే చేసి నదీ గర్భంలో ఉన్న ఇళ్లకు అధికారులు మార్కింగ్ చేశారు. పోలీసు, రెవెన్యూ, నీటిపారుదల సహా వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో

2 లో





అధికారులు జీవితంలో ఎలాంటి తప్ప చేయకూడదో దానికి ఉదాహరణనే, కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, 700మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు నియామకపత్రాలు అందజేశారు. రాజకీయాల్లో వివిధ దశల్లో పనిచేశానన్న రేవంత్‌రెడ్డి, క్షేత్రస్థాయిలో బాగా తిరిగితే వివిధ అంశాలపై మంచి అవగాహన ఉంటుందని అధికారులకు సూచించారు.

# అధికారుల తప్పులకు కాళేశ్వరం ఓ ఉదాహరణ

- ఇంజనీర్లకు ఈ ప్రాజెక్టు ఓ స్టడీ సబ్జెక్ట్
- తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కూలింది
- దానికి ఎవరిని బాధ్యులను చేయాలి
- అధికారులనా..? రాజకీయ నాయకులనా..?
- నేతల తప్పుడు నిర్ణయాలను అధికారులు ప్రశ్నించాలి
- ఏ వృత్తిలోనైనా క్షేత్రస్థాయిలో అనుభవం ఉన్న వాళ్లే రాణిస్తారు
- ఇంజనీర్లంతా క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఏఈఈలకు నియామక ప్రతాలు అందజేత

**వారధి, స్టేట్ బ్యూరో:**

ఉన్నతాధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని, నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావని సీఎం వివరించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయన్నఆయన, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం అప్పుడే కూలిపోయిందని ఆక్షేపించారు.నిర్మాణం కంప్లీట్ కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలని, ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు కదా మరి దీనికి ఎవరిని బాధ్యులుగా చేయాలని సీఎం ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే, ఈ పరిస్థితి వచ్చేది కాదని వ్యాఖ్యానించారు. నిర్మాణ సామగ్రి క్వాలిటీగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలేనని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

"గతంలో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు క్షేత్ర స్థాయిలో తిరిగి గ్రౌండ్ రిపోర్ట్ రాసేవాళ్లు. దానిపై రిమార్క్స్ రాస్తే పై అధికారులు దాన్ని పరిశీలించేవారు. ఇంకా చెప్పాలంటే రాజకీయాల్లో వివిధ దశల్లో నేను పనిచేశాను. క్షేత్రస్థాయిలో బాగా తిరిగితే వివిధ అంశాలపై మంచి అవగాహన ఉంటుంది. క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకునే నిర్ణయాల్లో తప్పులు దొర్లే అవకాశం తక్కువ" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## దేశంలో వ్యాక్సిన్ల ఉత్పత్తి.. మూడో వంతు తెలంగాణలోనే

- గడిచిన నాలుగేళ్లలో రూ.10వేల కోట్ల పెట్టుబడులు
- ఔషధ ఎగుమతుల్లో భారత్ దే అగ్రస్థానం
- ఫార్మా మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ
- మంత్రి శ్రీధర్‌బాబు



2 లో

# కులగణన పక్కా..

### బీసీలకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

- పదేండ్లుగా బీఆర్ఎస్ బీసీలకు చేసిందేమీ లేదు
- పిల్లల చదువు విషయంలో నిర్లక్ష్యం వద్దు
- ఐలమ్మ పోరాటం మనకు స్ఫూర్తిదాయకం
- మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు
- ప్రతి ఒక్కరూ ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**వారధి, స్టేట్ బ్యూరో:**

బీసీలకు ఎక్కడ కూడా అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, కులగణన జరిగి తీరుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్

2 లో





## భారత్‌లో సూపర్ కంప్యూటర్ల ఆవిష్కరణ

- ఇది శాస్త్ర సాంకేతిక రంగంలో గొప్ప విజయం
- మన వాటా టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలని సూచన
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**వారధి న్యూస్, న్యూఢిల్లీ:**

దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల

2 లో

## స్థానిక ఎన్నికలకు ముందే రిజర్వేషన్లు పెంచాలి

- ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కులగణన చేయాలి
- ఈ దేశంలో ఇంకా కుల వివక్ష ఉందనేది వాస్తవం
- ఆర్.కృష్ణయ్య పోరాటాన్ని అభినందిస్తున్నా
- ఆయనకు ఎప్పుడూ మద్దతుగా ఉంటా
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



**వారధి, స్టేట్ బ్యూరో:**

కులగణన అనేది ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహించుకుంటే మంచిదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నారాయణగూడలో బీసీ కుల సంఘాల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొన్ని కులాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కేటగిరిలో ఉన్నాయని, ఓ రాష్ట్రంలో ఓసీ అనుకున్న కులం మరో రాష్ట్రంలో బీసీగా పరిగణించబడుతున్నందునా జనగణన సంపూర్ణంగా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టి కులాల వారీగా లెక్కలు బయటకు తీయాలన్నారు. అలా చేస్తే కోర్టులు కూడా అడ్డుచెప్పే

2 లో

## ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ

- యువత భవిష్యత్తు కోసం విస్తృత చర్యలు
- ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు
- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ యువత భవిత కోసం తమ ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య విద్య అందించడానికి ఈ ప్రభుత్వం స్కిల్ యునివర్సిటీని ఏర్పాటు చేసిందని, ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యూసుఫ్ గూడలోని నిమ్స్ మే లో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్వల్పకాలిక శిక్షణ పథకం కింద "స్వచ్ఛత హి సేవా" ఈవెంట్ ను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

2 లో

## ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల భూ కుంభకోణం

- ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా
- త్వరలో పూర్తి వివరాలు బయటపెడతాం
- ఫ్యూచర్ సిటీకి ఒక్క ఎకరమైనా భూమి సేకరించారా..?
- ఫార్మాసిటీ భూములను ఇతర అవసరాలకు మళ్లించొద్దు
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అన్నారు. సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... ఫార్మా సిటీని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నేతలు వివిధ వేదికలపై రద్దు గురించి చెప్పారన్నారు.ఫార్మా సిటీ విషయంలో తాము రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లుగా అప్పుడు ఆరోపణలు గుప్పించారని, ఫార్మా సిటీని రద్దు చేసి రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తామని కూడా వారు చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫార్మా సిటీ గురించి రైతులు హైకోర్టును ఆశ్రయించగా... ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు కాలేదని కోర్టుకు చెప్పిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని సీఎం మాట్లాడుతున్నారని, కానీ వీటి కోసం ఎక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించారా? అని ప్రశ్నించారు. వీటి కోసం భూమిని సేకరించకపోతే... తాము గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దానిని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తారని నిలదీశారు. ఫార్మా సిటీ రద్దు కాలేదని చెప్పి, న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టించారని,

2 లో



## ఉప ఎన్నికలు రావు..

- ఒకవేళ వస్తినా మేము సిద్ధం
- బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

2 లో



## స్థానిక ఎన్నికలకు ముందే రిజర్వేషన్లు పెంచాలి

**తరవాయిభాగం**

ఆస్కారం లేదని తమిళనాడు ఉదంతాన్ని చదివిన వ్యక్తిగా చెబుతున్నాన్నారు. ప్రస్తుతం మతం, కులం, జాతీయత దాస్తే దాగేవి కావన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నదని ఇంకా కులం ఎక్కడ ఉందనే వాళ్లు ఉన్నారు. కానీ ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఈ దేశంలో ఇంకా కులం ఉందనేది వాస్తవం అన్నారు. అణగారిన జాతుల హక్కుల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని అభినందిస్తున్నాను. ఆయన పోరాటానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

**ఎన్నికల కంటే ముందే రిజర్వేషన్లు పెంచాలి**

స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఈటల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ కు మేము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామన్నారు. అన్నీ పార్టీలు మొదట బీసీలకు సముచిత స్థానం కల్పించి చూపించాలన్నారు. నాకు తెలిసి ఈ దేశంలో మొట్ట మొదటి సారి ఓబీసీల కేంద్ర మంత్రుల సంఖ్య ఎక్కువ ఉన్నది నరేంద్ర మోడీ కేబినెట్ లోనే అన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఓబీసీ ముఖ్యమంత్రి కాలేకపోయారు. ప్రజలు ఆశీర్వదిస్తే మేము ఓబీసీ వ్యక్తిని సీఎం చేస్తామని మోడీ ప్రకటన చేశారని గుర్తు చేశారు.

## ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ

**తరవాయిభాగం**



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను ఆకర్షించే అగ్రగామి గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్ది, స్థానికంగాను, విశ్వవ్యాప్తంగాను సులభంగా ఉద్యోగాలు పొందడానికి అవసరమైన నైపుణ్య అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తెలంగాణా యువకులకు స్కిల్ పెంపొందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. ఈ ధ్యేయంతో తెలంగాణా ప్రభుత్వం హైదరాబాద్ లో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణను స్థాపించిందన్నారు. ఇందులో వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పే 17 రకాల సర్టిఫికెట్, డిప్లమో, డిగ్రీ కోర్సులను ఏర్పాటు చేసిందని, ఉద్యోగార్జనే ఏకైక లక్ష్యంగా ఈ కోర్సుల బోధనాంశాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మారుస్తున్నామన్నారు. అందుకనుగుణంగా తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు.

శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘకాల కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్పకాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందగా, ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. రూ.2,324 కోట్ల వ్యయంతో ఐటీఐలను ఏటీసీలుగా మార్చబోతున్నామని ప్రకటించారు. ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయన్నారు. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయన్నారు.

## ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల భూ కుంభకోణం

**తరవాయిభాగం**

ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చే కుట్ర జరుగుతోందన్నారు. ఆ కుట్రలో భాగంగానే ఫార్మా సిటీ కొనసాగుతోందని హైకోర్టుకు నివేదిక ఇచ్చి, రద్దు చేస్తున్నట్లు వివిధ సందర్భాల్లో ప్రకటించారని ఆరోపించారు. ఫార్మా సిటీ వెనుక జరిగిన వేల కోట్ల రూపాయల కుంభకోణాన్ని త్వరలో బయటపెడతామని కేటీఆర్ అన్నారు.బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాల్లో రూ.64 వేల కోట్ల పెట్టుబడులతో ఫార్మా సిటీని ప్రతిపాదించామన్నారు. నిబంధనల ప్రకారమే తాము భూసేకరణ చేపట్టామన్నారు. ఆ భూములను ఇతర అవసరాలకు మళ్లించవద్దన్నారు. ఈ 14 వేల ఎకరాల్లో ఫార్మా సిటీని ఏర్పాటు చేయకుంటే రైతులకు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు.

## ఉప ఎన్నికలు రావు..

**వారధి న్యూస్, స్టేషన్ ఘన్‌పూర్:**

వరంగల్ చరిత్రను కనుమరుగు చేయడానికే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ముక్కలు చేశారని, దీనిపై తాను ప్రశ్నించినందుకు తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్‌కు ఉప ఎన్నికలు రావని... ఒకవేళ వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధమన్నారు. జనగామలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... స్టేషన్ ఘనపూర్‌కు ఉపఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. ఫిరాయింపులను తొలుత ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. ఏకంగా శాసన సభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది విమర్శించారు. ఉపఎన్నిక వస్తే బీఆర్ఎస్‌కు స్టేషన్ ఘనపూర్‌లో డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని విమర్శించారు. స్టేషన్ ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని, పార్టీ నుంచి తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కడియం శ్రీహరి పైవిధంగా స్పందించారు.

## మూసీ ప్రక్షాళన షురూ



**తరవాయిభాగం**

ఈ ప్రక్రియ జరిగింది. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్ల వివరాలు, నిర్వాసితుల వివరాలను సేకరించారు. వారికి మరోచోట రెండు పడకగదుల ఇళ్లను కేటాయించి, పరిహారం కూడా చెల్లించాకే, మార్కింగ్ చేసిన ఇళ్లను తొలిగింపు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. అప్పటివరకు బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే సర్వేలో భాగంగా మార్కింగ్ ప్రక్రియను కొన్ని చోట్ల స్థానికులు అడ్డుకున్నారు. తమ ఇళ్లను తొలిగిస్తే ఊరుకోబోమని, ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూం ఇళ్లు వద్దని ఆందోళనకు దిగారు.

చాదర్‌ఘాట్, శంకర్‌నగర్‌లో మూసీ నది బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు అధికారులు మార్కింగ్ చేశారు. బహదూర్‌పురా, కిషన్‌బాగ్, అసద్‌బాబా నగర్ తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు 5 టీంలుగా ఏర్పడి పోలీసుల సహాయంతో సర్వే చేస్తూ మార్కింగ్ చేశారు. లంగర్‌హౌజ్ ఆసంనగర్‌లో మార్కింగ్ ప్రక్రియను స్థానికులు అడ్డుకున్నారు. పోలీసుల సహాయంతో వారికి నచ్చచెప్తూ అధికారులు ముందుకుసాగారు. చేసేదేం లేక స్థానికులు నిరసనకు దిగారు.

తాము అన్ని అనుమతులు తెచ్చుకొని కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చేయడమంటే, తమ బతుకులతో ఆడుకోవడమే అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో ఇంట్లో తాము మూడు, నాలుగు కుటుంబాలుగా కలిసి ఉంటున్నామని ఇప్పుడు ప్రభుత్వం ఇస్తానంటున్న ఒక్క డబుల్ బెడ్ రూం ఇంట్లో తమ కుటుంబాలన్నీ ఎలా ఉండగలవని ఆందోళన వ్యక్తం చేశారు.

**మాకు విషం ఇచ్చి మార్కింగ్ చేయండి**

చైతన్యపురి ఫణిగిరి కాలనీ, న్యూమారుతి నగర్, సత్యనగర్‌లలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పోలీసులు, రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమకు విషం ఇచ్చి తమ ఇళ్లకు మార్కింగ్ చేసి తొలగించండి అంటూ ఆందోళన చేశారు. అధికారులు రివర్ బెడ్‌లో ఉన్న ఇంటి వివరాలు, యజమానుల వివరాలు నమోదుచేసే పత్రాలను ఒక్కసారిగా ఆగ్రహంతో స్థానికులు చింపేశారు. మార్కింగ్ చేసేందుకు ఉపయోగించే ఎరుపు రంగును సిబ్బంది నుంచి లాక్కున్న ఓ యువకుడు, దూరంగా విసిరేశాడు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

రివర్‌బెడ్‌లో ఉన్న నిర్మాణాల సర్వే, మార్కింగ్ ప్రక్రియ అంతా ఆయా ప్రాంతాలకు చెందిన కలెక్టర్, డిప్యూటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్లు, పోలీసులు, విజిలెన్స్ అధికారుల సమక్షంలో జరిగింది. ఈ నేపథ్యంలో నిర్వాసితులు మాత్రం తమ ఇళ్ల తొలగింపునకు ససేమిరా అంటున్నారు. అధికారులు మాత్రం పునరావాస చట్టం ప్రకారం బాధితులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు, పరిహారం చెల్లించాకే మూసీ నదీ గర్భంలో ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేస్తున్నారు.



## నాంపల్లి మండలంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

**వారధి న్యూస్, నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలంలోని నర్సింహుల గూడెం గ్రామంలో గురువారం మూడు కోట్ల వ్యయంతో 33/11 కె.వి సబ్ స్టేషన్ నిర్మాణానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడి 57 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాను. చుట్టు పక్కల ప్రాంతాల్లో విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్నాం" అన్నారు.ఈ కార్యక్రమానికి నాంపల్లి మాజీ జెడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, పానుగంటి వెంకన్న గౌడ్, గఫార్, నాంపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె అశ్రబీ చాంద్, కాటం వెంకటయ్య, నాగరాజు, బల్గూరి కరుణాకర్ మరియు అనేక మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఈ కొత్త సబ్ స్టేషన్ వల్ల స్థానిక ప్రజలకు విద్యుత్ సమస్యలు తగ్గుతాయని ఆశించారు.

## కేటీఆర్ కు నోటీసులు

- తన పరువుకు భంగం కలిగించారన్న సృజన్ రెడ్డి
- వెంటనే ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన కేటీఆర్
- తాజాగా తాఖీదులు ఇచ్చిన సృజన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ సృజన్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీకి లీగల్ నోటీసులు ఇచ్చారు. తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మున్సిపాలిటీల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసభ్యులు అవినీతి చేశారని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో రేవంత్రెడ్డి సకుటుంబ సపరివార అవినీతి కథా చిత్రం నడుస్తోందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి బావమరిది సృజన్ రెడ్డికి పనులు అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు అప్పగించారన్నారు. రూ. 2 కోట్ల లాభం ఉన్న కంపెనీకి రూ. 1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదన్నారు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలన్నారు.

ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశామని, ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతామని కేటీఆర్ అన్నారు. రూ.8,888 కోట్ల కుంభకోణాన్ని అందరి దృష్టికి తీసుకొస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలోనే కుంభకోణం ప్రారంభమైందని కేటీఆర్ అన్నారు. బావమరిది, తమ్ముళ్లకు అమృతం.. ప్రజలకు విషం అన్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితులు తయారయ్యాయని ధ్వజమెత్తారు.

అమృత్ టెండర్లలో సీఎం కుటుంబ సభ్యులు భారీ అవినీతికి పాల్పడ్డారని తీవ్రస్థాయిలో మరోసారి ఆరోపణలు చేశారు. సీఎం బావమరిది సూదిని సృజన్రెడ్డి కంపెనీ శోధాకు ఎలాంటి అర్హతలు లేవు. ఐహెచ్‌పీ కంపెనీ ద్వారా టెండర్వేయించారు. కేవలం 20 శాతం మాత్రమే చేస్తామని ఐహెచ్‌పీ లేఖ రాసింది. 80 శాతం సీఎం బావమరిది చేస్తారట. ఐహెచ్‌పీని శిఖండిలా వాడుకొని రేవంత్రెడ్డి, సృజన్రెడ్డి అక్రమాలకు తెర లేపారని కేటీఆర్ ఆరోపించారు. సీబీఐ, ఈడీ, సీవీసీ ఎవరైనా విచారణ చేపట్టి ప్రజాధనం కాపాడుకోవాలని అన్నారు. కేంద్రం విచారణ జరిపిస్తే అన్ని అంశాలు బయటకు వస్తాయన్నారు కేటీఆర్.

## ఆయుధాలు వదలి చర్చలకు రండి

**లేదంటే చావు ఖాయం**

**ఉగ్రవాదులకు అమిత్ షా వార్నింగ్**

**వారధి న్యూస్, శ్రీనగర్:**

జమ్మూ కాశ్మీర్ నుంచి కేంద్ర హోం మంత్రి అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. ఉగ్రవాదులతో శాంతికి సిద్ధమే అని ప్రకటించారు. ఆయుధాలు వదులుకుని, ప్రభుత్వంతో చర్చలకు ముందుకు రావాలని లేదా భద్రతా బలగాల చేతిలో చావడానికి సిద్ధంగా ఉండాలని అమిత్ షా గురువారం కోరారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రతిపక్ష పార్టీలు ఉగ్రవాదులో చర్చలు కోరుకుంటున్నాయని, చర్చించాలంటే ముందు ఆయుధాలు వదులుకోండని, ఈశాన్య రాష్ట్రాల్లో 10000 మంది లొంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు.

జమ్మూ కాశ్మీర్ కథువా జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఆయన ఈ రోజు పాల్గొన్నారు. ఆయుధాలు వదిలిపెట్టి చర్చలకు రావాలని, లేకపోతే మా బలగాలు మిమ్మల్ని పాతాళంలో పాతిపెడతాయని హెచ్చరించారు. మూడు దశాబ్దాలుగా తీవ్రవాదంతో నష్టపోయిన జమ్మూ కాశ్మీర్‌లో అట్టడుగు స్థాయి నుంచి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిందని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ), కాంగ్రెస్‌లు 40 ఏళ్లుగా ఉగ్రవాదానికి రక్షణ కల్పించారని, మేము టెర్రరిజాన్ని అంతం చేసి, జమ్మూ కాశ్మీర్‌లో అభివృద్ధికి ద్వారాలు తెరిచామని చెప్పారు. ఉగ్రవాదాన్ని అంతం చేసే వరకు విశ్రమించబోయేది లేని చెప్పారు.

## దేశంలో వ్యాక్సిన్ల ఉత్పత్తి.. మూడో వంతు తెలంగాణలోనే

**వారధి, స్టేట్ బ్యూరో:**



గడిచిన నాలుగేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక అనుకూల వాతావరణంతో ఫార్మా, లైఫ్ సైన్స్ స్ సంస్థలు తెలంగాణను ముఖ్యమైన గమ్యస్థానంగా భావిస్తున్నాయన్నారు. ఔషధ ఉత్పత్తులు, ఎగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండగా తెలంగాణా రాష్ట్రం ఫార్మా మ్యాన్యుఫక్చరింగ్ హబ్ గా ఎదుగుతోందని వెల్లడించారు. హైటెక్స్ లో గురువారం 'ఇండియా ల్యాబ్ ఎక్స్ పో2024' ను ప్రారంభించి మాట్లాడారు. అన్ని రకాల వ్యాక్సిన్లలో దేశంలో మూడో వంతు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. ఔషధ ఉత్పత్తుల్లో 30 శాతం ఇక్కడే తయారవుతున్నాయని, విదేశాలకు ఎగుమతి అయ్యే మందులలో 40 శాతం వాటా రాష్ట్రానిదేనని ఆయన పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఎగుమతుల్లో 50 శాతం తెలంగాణ నుంచే వెళ్లడం గర్వకారణమని తెలిపారు. లైఫ్ సైన్సెస్, మెడ్ టెక్ అంకుర సంస్థల్లో తెలంగాణా వాటా 19 శాతంగా నమోదైందని చెప్పారు. ఎంఎస్ఎస్ ఈ రంగంలో పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అత్యంత అనుకూలంగా ఉందని, మానవ వనరులకు కొదవ లేదని వెల్లడించారు. జినోమ్ వ్యాలీ నాలుగో దశ విస్తరణకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, పారిశ్రామిక వేత్తలు లైఫ్ సైన్సెస్ లో పెట్టుబడులు పెట్టడం ద్వారా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ల్యాబ్ ఎక్స్ పోలో 25 దేశాల నుంచి 25 వేల ఉత్పత్తులు ప్రదర్శనకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## కులగణన పక్కా..

**తరవాయిభాగం**



కోదండరామ్, బస్వరాజు సారయ్య, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాడని తెలిపారు. ఐలమ్మ జయంతిని పండుగలా నిర్వహిస్తుంటే, బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎందుకు ధర్నా చేస్తున్నారు? యూనివర్సిటీకి ఆమె పేరు పెట్టినందుకా? వారి మనుమరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలు ఇచ్చినందుకా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. పదేండ్లుగా బీసీ కోసం ఏం చేశారు? అంటూ ఎద్దేవా చేశాడు. మన కులవృత్తులు మోడరేషన్ అయ్యాయని, పిల్లలు మంచిగా చదివితేనే మన జాతికి భవిష్యత్తు అని, చదువు విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... సాయుధ పోరాటంలో దిశానిర్దేశం చేసి యాదత్ పీడిత వర్గాలకు అండగా ఉద్యమించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎన్ని చేసిన తక్కువనేని పేర్కొన్నారు. కష్టం వస్తే ఆత్మహత్యకు యత్నించే ఏ రైతునైనా, విద్యార్థి అయినా చనిపోవడం కాదు పోరాటం అంటే ఏంటో చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. గత పాలకులు ప్రజల సమస్యల కోసం ఏం చేయలేకపోయారని, వేల కోట్లు లూటీ చేయబడ్డాయని, దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ప్రజల మెప్పు కోసమే గత పాలకులు అంబేద్కర్ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రజక బిడ్డలంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి గా మాయాదేవి, బీసీ ప్రజాసంఘాల నేతలు ఆశన్న , నరసింహ, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర పాల్గొన్నారు.

## భారత్‌లో సూపర్ కంప్యూటర్ల ఆవిష్కరణ

**తరవాయిభాగం**



కోసం 130 కోట్ల రూపాయలతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన "పరమ్ రుద్ర" సూపర్ కంప్యూటర్లను దిల్లీ నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం 850 కోట్ల రూపాయలతో రూపొందించిన హైపెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను ప్రధాని ఆవిష్కరించారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో ఇదో గొప్ప విజయమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని అన్నారు.

ఈ సాంకేతిక విప్లవంలో భారత్ వాటా బిట్స్, బైట్స్‌లో కాకుండా టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారత్ సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించి ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యం కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని, దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలని ఆకాంక్షించారు.

"అంతరిక్ష రంగంలో భారత్ ప్రధాన శక్తిగా మారింది. ఇతర దేశాలు వేల కోట్ల రూపాయలు వెచ్చించి సాధించిన విజయాన్ని మన శాస్త్రవేత్తలు పరిమిత వనరులతోనే సాధించారు. చంద్రుని దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న తొలి దేశంగా భారత్ అవతరించింది. ఇదే ఉత్సాహంతో భారత్ ఇప్పుడు గగన్‌యాన్ కోసం సిద్ధమవుతోంది. 2035 కల్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇటీవలే అందుకు సంబంధించిన మొదటి దశకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది" నరేంద్ర మోదీ తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్




## ఇయర్ ఫోన్స్ వాడకాన్ని తగ్గించండిచెవిటితనాన్ని నివారించండి

- **జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** జాతీయ చెవిటితనం నివారణ, నియంత్రణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఆఫీస్ ఆవరణలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ
దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్స్ విరివిగా వాడుతున్నారు . ఇయర్ ఫోన్స్, హెడ్ ఫోన్స్, బ్లూటూత్ ఎక్కువసేపు వినియోగించకూడదని, ఎక్కువసేపు వినియోగించడం వల్ల చెవి వినికిడి సమస్యలు దరిచేరుతాయన్నారు. ఎవరికైనా చెవి పోటు, చెవిలో చీము కారడం తదితర సమస్యలు, వస్తే నిర్లక్ష్యం చేయకుండా దగ్గర్లోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలియజేశారు. శబ్ద తీవ్రత 100 డేసిబుల్స్ కంటే ఎక్కువగా వున్న వాటిని వినడం వల్ల చెవిటి తనానికి దారి తీయవచ్చు. డి జే సౌండ్ వాడకాన్ని ప్రోత్సహించవద్దని అన్నారు. శబ్ద కాలుష్యం వల్ల మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు దరి చేరుతాయి. ముఖ్యంగా చిన్నారులలో స్క్రీన్ టైం(మొబైలు, ట్యాబులు చూడడం) వినియోగాన్ని ప్రోత్సహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డా. వెంకటదాసు, డా. శ్రీనివాసులు,డా. కృష్ణమోహన్, డా. రవికుమార్, స్థానిక వైద్య అధికారి డా.నారాయణ స్వామి, డి.పి.ఓ. రేనయ్య, పర్యవేక్షణ అధికారులు , వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు మాతృభూమి నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## మహేంద్ర సంఘానికి అండగా ఉంటా

- **ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** మహేంద్ర సంఘానికి అండగా ఉంటానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా మేదర సంఘం (మహేంద్ర) సభ్యులు ఎమ్మెల్యే నీ కలిసి పలు సమస్యలపైన ఆయనకు వినతిపత్రం అందజేశారు. మేదరి బంధు పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని వారు ఎమ్మెల్యే కు కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రాములు, జోరిగ ఆంజనేయులు, కందూరు వెంకట్ రాముడు తదితరులు ఉన్నారు.

## సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలి



**వారధి న్యూస్ మహబూబ్ నగర్,**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.రాజు మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా ఉన్నాయని సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ రాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా C. రాజు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో గురుకులలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు వసతి గృహాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసే విద్యార్థులకు సరైన వైద్యం అందించాలని అలాగే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని వారు కోరారు



## ప్రతి విద్యార్థికి చదువు క్రమశిక్షణతో పాటు చట్టాలపై అవగాహన తప్పనిసరి ఉండాలి

- **జిల్లా సీనియర్ జడ్జి సబిత**

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో:** అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ మంచి అలవాట్లు, విద్యతోపాటు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ....బాల బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. 14 18 ఏళ్ల పిల్లలు మాకు అన్ని తెలుసు అనే భావనలో ఉంటారని.. ఇది సరికాదన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే నిజాలు గ్రహించాలన్నారు. మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులు జీవిత లక్ష్యాలను సాధించగలరన్నారు. విద్యార్థులు తమకు జరిగిన అన్యాయాలను సమాచారం ఇస్తే పోలీసులు రక్షించి సహాయం చేస్తారన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని రానున్న పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులు తమవంతుగా బాధ్యతాయుతంగా చదవాలని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్నతనం నుండి పోటీ తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఫోక్సు చట్టం, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్రావు, శ్యాంప్రసాద్రావు, భవాని భాయ్, రాంచందర్, ఖాజా అబ్దుల్ రహీమ్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఏకీకృత పెన్షన్ విధానానికి నిరసన

- **సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్**

**వారధి న్యూస్ మహబూబ్ నగర్,** గురువారం నాడు నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం పిలుపుమేరకు సీపీఎస్ యూనియన్ జిల్లావ్యాప్తంగా కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇటీవల కేంద్రం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వివిధ మండలాల్లో నల్ల బ్యాడ్జీలతో, పెన్షన్ ఆక్రోశ్ మార్చ్ పేరిట తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, కేంద్రం క్యాబినెట్ ఆగస్టు 24న ప్రకటించిన ఏకీకృత పెన్షన్ విధానము దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యా



యులని తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలిపారు ఈ యుపిఎస్ విధానం కేవలం షేర్ మార్కెట్ కు మరింత సొమ్మును తరలించడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి సామాజిక భద్రతను చేకూర్చలేదని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయని, సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుందని, సంపద సృష్టించే వారు వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారని వాపోయారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ IAS గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త మున్నూరు చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర,వెంకటయ్య గౌడ్,గోవర్ధన చారి,గోవర్ధన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ ను అందరం కలిసి అభివృద్ధి చేద్దాం

- **మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ**

**వారధి న్యూస్, పెబ్బేరు:** మున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ శ్రీమతి గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి ని, మరియు వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ని మరియు డైరెక్టర్స్ మోతే రాములు,ఈరపాగ ఆంజనేయులు,రామన్ గౌడు, బత్తుల కవిత ను పెబ్బేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఎద్దుల కరుణ శ్రీ మరియు వైస్ చైర్మన్ మేకల కర్రేస్వామి లు ఘనంగా సన్మనించారు. సంధర్బంగా వారు మాట్లడుతూ పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ ను అందరం కలిసి అభివృద్ధి చేద్దాం అని అన్నారు. మార్కెట్ లో రైతులకు ,వ్యాపారస్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి,రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేసి అందరి సహకారం తో ముందుకు తీసుపోద్దాం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎల్లారెడ్డి, గోపి బాబు,ఎల్లస్వామి, పార్వతి మహేందర్ గౌడ్, పద్మ వేణు, సుమతి ఎల్లస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌని యుగేంధర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

- **స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి**
- **ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి**

**వారధి న్యూస్,కేశంపేట్:** పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు.2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది.పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరపున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## వీరనారి ఐలమ్మ వారసులు కమ్యూనిస్టులే

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** గురువారం రోజు సిపిఎం జిల్లా కార్యాలయంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమాన్ని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ,సీనియర్ నాయకులు కీల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తులు మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ దో, జమీందారులకు, దేశ్ ముకులకు వ్యతిరేకంగా పోరాడిందని భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో విసూనుర్ దేశ్ముఖ్ దుర్మార్గాల వ్యతిరేకంగా అనేక పోరాటాలలో పాల్గొన్నదని ఆమె సాగు చేసిన పంటను గుండాలు కోత కోయడానికి వస్తే కమ్యూనిస్టుల నాయకత్వంలోని సంఘం, పెద్ద ఎత్తున ప్రతిఘటన చేసి ఆమె పంటను కాపాడుకుందని ఆ రకంగా ఆమె చేసిన పోరాటాలను దేశముకులు జమీందారులు ఆమెపై కక్షగట్టి ఆమె కొడుకు పై కేసులు పెట్టి ఆమె కూతురు పైన దౌర్జన్యం చేశారని . అయినా మొక్కవోని ధైర్యంతో ఎర్రజెండా కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాడి విజయం సాధించిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ ,దొడ్డి కొమరయ్య ,షేక్ బందగి ,రావి నారాయణరెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి ,మల్లు స్వరాజ్యం తదితరులు వీరోచితంగా పోరాడార ని ,వారి నాయకత్వంలోనే మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యి ప్రజారాజ్యాలుగా ప్రకటించారని ,10 లక్షల ఎకరాలు పంచారని, భాంచన్ దొర నీ కాల్మొక్తన్న సామాన్య మనసులను వీరులుగా, ఆ పోరాటం తయారు చేసిందని నేటికీ ఆ పోరాట స్ఫూర్తిని కమ్యూనిస్టు పార్టీలు కొనసాగిస్తున్నాయని, ఈ పోరాటం ప్రపంచ చరిత్రలోనే ప్రసిద్ధికెక్కిందని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో కడియాల మోహన్, బి చంద్రకాంత్ ,వి పద్మ, జగన్, ది ప్లానాయక్, లక్ష్మయ్య ,రమేష్, భరత్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు

## పోరాట నిప్పు కణిక చాకలి ఐలమ్మ

**వారధి న్యూస్, మహబూబ్నగర్:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక... మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఈరోజు ప్రభుత్వ జనరల్ దవాఖాన ఘనంగా జరుపుకున్నారు ఆసుపత్రి సూపరింటెండెంట్ Dr. సంపత్ కుమార్ సింగ్ చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డి డాక్టర్ సురేష్ జనరల్ సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ సునీల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకాంత్ అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ RMOs డాక్టర్ జరీనా డాక్టర్ శ్వేత డాక్టర్ గణేష్ , డాక్టర్ శిరీష ,



నర్సింగ్ సూపర్డెంట్ కరుణమ్మ , అల్బీన సునీత శానిటేషన్ సూపర్వైజర్ వెంకటేష్ , దొబి లు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## 10 వ రోజు స్వచ్ఛతా హి సేవ

- **మీనాంబరం లో ప్లాస్టిక్ ఏరివేత**
- **సుమారు 50 కిలోల చెత్త సేకరణ**
- **అభినందించిన ప్రిన్సిపాల్**

**వారధి న్యూస్, జడ్చర్ల :** స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 వాలంటీర్లు జడ్చర్ల సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మీనాంబరం లో ప్లాస్టిక్ చెత్త ఏరివేత కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. నర్మద, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. సదాశివయ్య ఆధ్వర్యంలో వాలంటీర్ లు పరుషవేదీశ్వర ఆలయ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రదేశాలు, దుందుభి వాగు సమీపంలో చెత్త సేకరణ చేశారు. సుమారు 50 కిలోల చెత్తను సేకరించారు. వాలంటీర్ ల శ్రమదానానికి ఆలయ పూజారి రంగాచారి, భక్తులు అభినందించారు. వాలంటీర్ లు గంగాపురం లోని, గొల్లత్త గుడి , చెన్నకేషవస్వామి గుడిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేబట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య మాట్లాడుతూ మన పరిసరాలలో విచక్షణా రహితంగా చెత్తను వేయడం వల్ల స్వచ్ఛ భారత్ ను సాదించలేకపోతున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత ఏ ఒక్కరి కోసమో కాకుండా మనందరి కోసం చేపడుతున్న వాలంటీర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద, అధ్యపకుకు సదాశివయ్య ,వాలంటీర్ లు రాహుల్, నవనీత్, సాయికుమార్, రవీందర్, శివసాయి, శంకర్, మల్లేష్, సాయి, హరికృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం

- **24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్**

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** వనపర్తి పట్టణంలోని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం ఆన్లైన్ ద్వారా పెద్ద ఎత్తున నమోదు చేసుకోవడం, భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్,యువ మోర్చా నాయకులు వంశీకృష్ణ, పులిపాటి అంజి, నరసింహ,రామకృష్ణ



హనుమంతు,మన్నెమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కు సన్మానం

**వారధి న్యూస్, మహబూబ్నగర్:** మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ ని ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఈ ఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా బొక్కేతో సన్మానించారు ఈ కార్యక్రమములో ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు పోలే బాలయ్య మాదిగ గారు జె.బాలరాజు మాదిగ గారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మైలారామ్ శ్రీ రాములు కొమ్ము కొండయ్య ఆల్లిపూర్ రామచందర్ ఉన్నారు

## వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు ఏర్పాటు

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, నియమ నిబంధనల మేరకు రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో, జిల్లాలో ఎన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు అవసరమో, వాటిలో ఏ ఏ ప్రాంతాలను చేర్చాలనే విషయాలపై చర్చ జరిగింది.వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు ప్రాంతాలను కలిపి ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా, ఆత్మకూరు, అమరచింతను రెండవ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మున్సిపల్ ప్రాంతాలతో పాటు అభివృద్ధి చెందుతున్న రెవెన్యూ గ్రామాలను కూడా



అథారిటీలలో చేర్చాలని నిర్ణయించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి.ఓ సురేష్, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, డి.ఎల్.పి.ఓ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దు

- **వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు**

**వారధి న్యూస్, వనపర్తి టౌన్:** తెలుగు యూనివర్సిటీ కి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు మార్పు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి జిల్లా సమీకృత భవనంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని, తెలుగు రాష్ట్రం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం యూనివర్సిటీ కి పేరును ఎలా తొలగిస్తుందని ప్రశ్నించారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు యూనివర్సిటీకి పెట్టాలనే నిర్ణయానికి తాము వ్యతిరేకం కాదని ఏదైనా ఇతర యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరును పెట్టాలని, తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి పేరు మార్చడం సబబు కాదని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేశారు అలాంటి వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. యూనివర్సిటీ పేరు మార్పు ప్రభుత్వం విరమించుకోకుంటే మున్ముందు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ రాజయ్య, ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎలిసెట్టి విజయకుమార్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రత్యేక జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు గుంత మౌనిక, రాష్ట్ర రైస్ మిల్లర్స్ కోశాధికారి రమణ, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, రైస్ మిల్లర్ అంగడి నరేందర్, మండల అధ్యక్షులు, ఇతర ఆర్యవైశ్య నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యల పరిష్కారానికై రేపు చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

- **ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపు**

**వారధి న్యూస్, వనపర్తి :** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి శుక్రవారం జరగబోయే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని "చలో హైదరాబాద్ మహాగర్జనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెండింగ్ లో ఉన్న 8,245 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,అద్దె భావనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపి, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల మరమ్మతులు చేయించాలని డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, రాష్ట్రంలో నూతన విద్యావిధానం 2020 అమలు ఆపి, ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్,భరత్, నిలోత్పల్,మౌనిక,పుష్ప,కాశిం తదితరులు ఉన్నారు.



# గోప్లాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**వారధి న్యూస్, పానగల్:** శుక్రవారం పానగల్ మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురభి పుల్లారావు ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు విగ్రహ దాతగా, ఉజ్జయిని బుచ్చారావు కుటుంబం స్థల దాతలుగా సహకరించారు.విగ్రహావిష్కరణ సందర్భంగా వక్తలు చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఉన్నత స్థానం సంపాదించి, నిరంకుశ నిజాం పరిపాలనను అణిచివేసిన వీరనారి అని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలనే నినాదాలతో సభ గర్జించింది.ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు విగ్రహానికి స్థలాన్ని అందించిన దాతలకు, విగ్రహం ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి సత్కరించడం, అనంతరం మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకోవడం కార్యక్రమంలో ముఖ్య ఘట్టాలు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ వంగల రాణిదశరథం, సింగిల్ విండో డైరెక్టర్ ప్రసాద్ గౌడ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, బండపల్లి మాజీ ఎంపిటిసి ప్రేమ్ కుమార్, కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వహీద్, వంగలి నాగరాజు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి

- **బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి**

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి పత్రం అందజేశారు. యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ గత మూడు నెలలుగా కార్యాలయానికి హాజరుకాకుండా, విధులకు విరుద్ధంగా ఇంటి వద్దకే ఫైల్స్ తెప్పించి సంతకాలు చేయడం, మరియు లైసెన్స్ దారులకు, వైన్ షాప్ యజమానులకు ఇబ్బందులు కలిగించడం జరుగుతోందని ఆరోపించారు. అదేవిధంగా, ఆయనపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాచాల కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదే

- **అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందాలి**
- **ప్రజలకు పథకాలు అందేలా అధికారులు చొరవ చూపాలి**
- **నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి**





నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయం పరిరక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, తెలిపారు. ఈ సమావేశానికి మెంబర్ సెక్రటరీ గా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, అదనపు కలెక్టర్లు సీతారామారావు ,దేవ సహాయం హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు తో అధికారుల బాధ్యత గా, సమన్వయంతో పనిచేసి జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను ప్రజలకు చేరే విధంగా అధికారులు క్రియాశీలకంగా ఉండాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా సమావేశం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగ్గ ప్రణాళికలను అధికారులు రూపొందించుకొని తదుపరి సమావేశంలో సమగ్ర వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను సంబంధించిన కార్యక్రమాలను క్రమమైన అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు అందించే బాధ్యత అధికారులదేనని గుర్తు చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాను దేశంలోనే మోడల్ జిల్లాగా రూపొందించాలని సూచించారు.

**పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మొదట గా బ్యాంక్ అధికారుల తో మాట్లాడుతూ......**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పథకాల పై అవగాహన కలిగి, అవి గ్రౌండ్ అయ్యేలా బ్యాంకర్లు కృషి చేయాలని బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి గడువు సమీపిస్తున్నందున లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ పథకాల క్రింద కేటాయించిన యూనిట్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు.ఎన్ని యూనిట్లు మంజూరు అయ్యాయి, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకొన్నారు ,సమగ్ర సమాచారం లేకుండా బ్యాంకర్లు సమావేశానికి హాజరు కావడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ తమకు కేటాయించిన యూనిట్లు,ఆర్థిక సహాయం అందించడానికి ఆమోదించినవి ఎన్ని, తిరస్కరించిని ఎన్ని , పెండింగ్ లో ఎన్ని ఉన్నాయో పూర్తి వివరాలతో సమావేశాని కి హాజరు కావాలని, లేనిచో సమావేశ నిర్వహణ ఫల ప్రదం కాదని అన్నారు ఈ సమావేశాని హాజరు కాని అధికారులకు కఠిన చర్యలు తప్పవు అని పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపినారు . జిల్లా వ్యాప్తంగా బ్యాంకర్లు అర్హులైన వారందరికీ రుణాలను సకాలంలో అందించాలని స్పష్టం చేసినారు. బ్యాంకులకు వచ్చే రైతులు, యువతీ, యువకులకు అవసరమైన రుణాలను అందచేయాలన్నారు. చిరు వ్యాపారులతో పాటు అర్హులైన వారందరికీ రుణాలు అందించాలని సూచించారు . జిల్లా అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఆలస్యం జరగకుండా అర్హులకు రుణాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని బ్యాంకులు అవసరమైన రుణాలు అందచేస్తున్నాయా ? లేదా ? అనే విషయాలను జిల్లాలోని లీడ్ బ్యాంకు మేనేజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి రుణాలు అందించి వారికి ప్రోత్సాహం అందించాలని పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. విద్యాశాఖ మీద సమీక్ష నిర్వహిస్తూ... జిల్లాలో గల కేజీబీవీ స్కూల్స్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు, గిరిజన గురుకుల పాఠశాలు, మైనార్టీ గురుకుల పాఠశాలలో గల వసతులు విద్యార్థులకు అందిస్తున్న యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజన పథకం వివరాలను, హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న వసతులను , రెసిడెన్షియల్ పాఠశాలలో గల విద్యార్థులకు సంబంధించిన ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఆరోగ్య శాఖకు సంబంధించిన సమీక్షలో పీహెచ్సీలలో సరిపడా వైద్యులు ఉన్నారా, ఎన్ని ఖాళీలు ఉన్నాయి ఆసుపత్రులలో మందుల కొరత ఉందా, ఇన్ పేషెంట్స్ ఔట్ పేషెంట్స్ వివరాలను, అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పీహెచ్ సి లను సందర్శించాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు .వ్యవసాయ శాఖ మీద సమీక్షిస్తూ...జిల్లాలో అర్హులై ఉండి రుణమాఫీ కానీ రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతుల వివరాలను అడిగినారు. వ్యవసాయ శాఖ అధికారి కి రుణమాఫీని సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ప్రజల్లోకి చేరకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మా ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం వ్యవసాయ శాఖ పై అధికారి సమీక్ష నిర్వహించారు...జిల్లాలో వరి పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి పంట తో పాటు ఇతర పంట లు ఏమేమి సాగు చేస్తున్నారు వాటి యొక్క పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేస్తున్న నూతన పంట సాగు విధానం అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు పై ఉందని అన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అంగన్వాడీల పనితీరు ఆరోగ్య లక్ష్మి పథకం వికలాంగుల సంక్షేమం , తదితర అంశాలపై సమీక్ష జరిపారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉపాధికి దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కొత్త జాబ్ కార్డ్ మంజూరు చేయాలనీ ఆదేశించారు. చేసిన పనులకు త్వరితగతిన డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.పశుసంవర్ధక శాఖ కు సంబంధించి వెటర్నరీ డాక్టర్ ఖాళీల వివరాలు, అడిగి తెలుసుకున్నారు. తపాలా శాఖ పౌరసరఫరాల శాఖ మిషన్ భగీరథ తదితర శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. తదుపరి దిశా కమిటీ సమావేశానికి అన్ని ప్రణాళికలతో, నివేదికల సిద్ధం చేసి రావాలని పార్లమెంటు సభ్యులు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి, డాక్టర్ మల్లు రవి సూచించారు..

**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.......**

అధికారులు ప్రభుత్వానికి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ప్రజల కు చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని చెప్పారు. అధికారులు తమ శాఖలోని వివిధ సమస్యలను, నివేదికలను సిద్ధం చేసి తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. విద్యాశాఖ పై సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలకు సంబంధించి ఆర్ఓ ప్లాంట్ టాయిలెట్స్ డోర్స్ కిటికీలు తదితరు అంశాలకు సంబంధించి నివేదికలు రూపొందించి 15 రోజుల్లో అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొని జిల్లా అభివృద్ధికి కావాల్సిన సిద్ధం చేసి సమదృష్టి కి తీసుకురావాలని తెలిపారు. అచ్చంపేట నాగర్ కర్నూల్ కల్వకుర్తి ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎంపీ గారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆంగ్ల భాష పరిజ్ఞానంతోనే భవిష్యత్తు బంగారుమయం

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాస కార్యక్రమం (ఎక్స్టెన్షన్ లెక్చర్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల బిఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ & పీజీ కళాశాల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ బైరెడ్డి సతీష్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులకు ఆంగ్ల భాషపై విస్తృత ఉపన్యాసం ఇస్తూ, ఆధునిక యుగంలో ఆంగ్ల భాష యొక్క ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఆంగ్లంపై పట్టు సాధించడం వల్ల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం అవసరమని విద్యార్థులకు తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపల్ బి. ఈశ్వరయ్య సతీష్ రెడ్డి గారి ఉపన్యాసాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఆంగ్లాన్ని బోధించినందుకు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్, ఎగ్జామినేషన్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ దామోదర్ రెడ్డి, ఆంగ్ల విభాగం హెచ్ ఓ డి యువరూప లక్ష్మి, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ఎండి. మహబూబ్ పాషా, పి. పరశురాముడు, పి. రాముడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ

**వారధి న్యూస్, వనపర్తి:** తెలంగాణ ఉద్యమానికి పునాది వేసిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని, గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ, నైజాం సైన్యాన్ని ఎదిరించి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తిదాయిని అని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఉద్యమం తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచిందని, ఆమె ఆశయాలను పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, గులాం ఖాదర్ ఖాన్, మహేశ్వర్ రెడ్డి, స్టార్ రహీమ్, జోహెబ్ హుస్సేన్, మద్రికుంట శ్రీను, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, రాజనగరం కరుణాకర్, సిరిగిరి మన్నెం, వజ్రాల రమేష్, ఖాదర్భా, ఆటో అనిల్, మన్నెం రాములు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- **కేజీబీవీ హాస్టల్ ను సందర్శించిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్**



**వారధి న్యూస్, వనపర్తి:** పెద్దమందడి మండల పరిధిలో ఉన్న కేజీబీవీ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ గురువారం హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్ బిల్డింగ్ వర్షం నీటితో కారుస్తుండగా, విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తలెత్తినా ఎఎన్ఎం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని శివనాయక్ తెలిపారు. వెంటనే హాస్టల్ లో ఎఎన్ఎం ను నియమించి, బిల్డింగ్ రిపేర్లు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవీఎస్ జిల్లా అధ్యక్షులు రవి యాదవ్ కూడా పాల్గొని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# అంగన్వాడీ టీచర్ల చేతుల్లోనే భారత భవిష్యత్తు

*** జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వారధి న్యూస్, సూర్యాపేట:** భారత భవిష్యత్తు అంగన్వాడీ టీచర్ల చేతుల్లో ఉందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ తేజస్ పేర్కొన్నట్లుగా, మూడు నుండి ఐదు సంవత్సరాల వయసు పిల్లల మెదడు అభివృద్ధికి పోషకాహారం కీలకమని, అంగన్వాడీ కేంద్రాలు ఈ విషయంలో అత్యంత కీలక పాత్ర వహిస్తున్నాయని తెలిపారు. పిల్లలకు సరైన పోషకాహారం అందిస్తే భవిష్యత్తులో వారు ఆరోగ్యవంతంగా ఎదిగి అన్ని రంగాల్లో పోటీపడతారని చెప్పారు.
అంగన్వాడీ కార్యకర్తలు వలస కార్మిక కుటుంబాల పిల్లలను ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని వారికి అంగన్వాడీ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక అన్నప్రసన్నం, అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్లు, సూపర్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి రత్న జానకి రచించిన పుస్తకాల అందజేత



**వారధి న్యూస్, మందమర్రి టౌన్:** ప్రముఖ రచయిత, కవి సోతుకు రత్న జానకిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొతుకు సుదర్శన్ దంపతులు మరియు లైన్స్ క్లబ్ సభ్యులు కలెక్టర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అక్టోబర్ 1న జరగనున్న వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈనెల 25 నుంచి 30 వరకు చదువు రాని వారికి వృత్తి విద్య కోర్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా, మందమర్రి లైన్స్ క్లబ్ సెక్రటరీ రత్న జానకి రచించిన పుస్తకాలను కలెక్టర్‌కు అందించారు. రత్న జానకిని అభినందిస్తూ, "తెలంగాణ, ఆంధ్ర, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో అవార్డులు పొందడం మరియు హైదరాబాదులోని రవీంద్రభారతి లో ఘనంగా సన్మానించబడటం సంతోషకరమైన విషయమని" కలెక్టర్ వ్యాఖ్యానించారు."అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు రత్న జానకిని చదవాలని కోరుతూ, ఆమె మరిన్ని రచనలు, కవితలు రాయాలని సూచించారు" అని తెలిపారు. అలాగే, ఆమె రచించిన పుస్తకాలను ఎగ్జిబిషన్‌లో పెట్టాలని అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మరియు ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్ :** జిల్లా ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మొన్న కురిసిన భారీ వర్షాలకు మహబూబ్ నగర్ పట్టణంలోని పాత పాలమూరు 11వ వార్డు (దళిత వాడ), తిమ్మసానిపల్లి(1వ వార్డు) కి చెందిన ఐదు ఇండ్లు మొన్న కురిసిన వర్షాలకు నేలమట్టం అయినాయి, ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వారికి వచ్చిన ఆర్థిక(₹16,500/) సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈరోజు క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్నప్పుడు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ దేవేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఏర్పుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ కె.సంగీత శంకర్, మహేష్ , ఆంజనేయులు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.



## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

● ఇన్‌స్పెక్టర్ కోట కరుణాకర్

**వారధి న్యూస్, మిర్యాలగూడ:** టీఎస్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మిషన్ పరివర్తన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కోట కరుణాకర్ యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. గంజాయి వినియోగం, విక్రయాలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పోలీసులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులను, సంఘ సభ్యులను ప్రోత్సహించారు.అదనంగా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత సమాచారాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు. ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు తీవ్రమైన పరిణామాలు ఉంటాయని, అటువంటి చర్యలను నిరోధించడానికి కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ భవనాన్ని కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



**వారధి న్యూస్, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని పెద్ద చెరువు సర్వే నంబర్ 93 కుషాయిపేట్ గ్రామంలో నిర్మించిన భారీ భవనాన్ని రెవెన్యూ అధికారులు డిటోనేటర్ల సహాయంతో కూల్చివేశారు. ఈ భవనం కొన్ని సంవత్సరాల క్రితం ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించబడినట్టుగా సమాచారం.ప్రముఖ దిన పత్రికలలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన కథనాలకు స్పందిస్తూ, రెవెన్యూ అధికారులు ఈ కూల్చివేతను చేపట్టారు. పటాన్చెరుకు చెందిన ఓ వ్యక్తి ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా, రెవెన్యూ అధికారులు విలేకరులతో మాట్లాడుతూ, "చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములు. కబ్జాకి గురి చేసినట్లయితే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు" అన్నారు.

**హోమ్ గార్డ్ గోపాల్ గాయాలపాలయ్యాడు**

ఈ కూల్చివేత సమయంలో జరిగిన అపశృతి ఒక హోమ్ గార్డ్ గోపాల్‌కి గాయాలంటూ వార్తలు వచ్చినాయి. చెరువు మధ్యలో అక్రమంగా నిర్మించిన ఇంటిని కూల్చడానికి బ్లాస్టింగ్ చేయడం సమయంలో, ఒక్కసారిగా భవనంలోని రాయి స్పీడుగా వచ్చి గోపాల్‌కు తగిలింది. దీంతో అతను కుప్పకూలిపోయాడు.గోపాల్ తలపై తీవ్రంగా రక్తం కారడంతో, అధికారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి అతని పరిస్థితి నిలకడగా ఉన్నదని, భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు వెల్లడించారు. ప్రథమ చికిత్స అందిస్తున్నట్లు కూడా తెలిపారు.



## సబ్ జైలులో ఖైదీల సమస్యలు తీర్చేందుకు జ్యుడిషియల్ అధికారి సందర్శన

**వారధి న్యూస్, భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవల సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు గురువారం సందర్శించారు.ఈ సందర్శనలో, జైలులో ఉన్న ఖైదీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారు కోర్టుకు హాజరు అవుతున్నారో లేదో, లేదా వారి కేసులలో న్యాయవాదులు లేకుంటే న్యాయసహాయంకై న్యాయవాదులను నియమించేందుకు దరఖాస్తు సమర్పించాలని సూచించారుఅలాగే, జైలులో ఏర్పాటు చేసిన న్యాయ సహాయ శిభిరాన్ని తనిఖీ చేసి, ఖైదీలకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా తగు సూచనలు కూడా చేశారు.అనంతరం, జయరాజు మాట్లాడుతూ ఈ నెల 28న శనివారం జాతీయ లోక్ ఆదాలత్ అన్ని కోర్టుల ప్రాంగణాలలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ లోక్ ఆదాలత్‌లో రాజీ పడదగు అన్ని క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకు లావాదేవీలు, టెలిఫోన్ బకాయిలు, ట్రాఫిక్ చలానాలు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహారం, ఎక్సయిజ్ కేసులు పరిష్కరించబడనున్నాయని, కక్షిదారులు దీనిని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, జైలు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వారధి న్యూస్, సూర్యాపేట:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను గురువారం కలెక్టరేట్‌లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించబడింది, దీనిలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కూడా పాల్గొన్నారు.ఈ సమావేశంలో పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ తదితర సంబంధిత అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై చర్చించారు.జిల్లాలో హైవేపై 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, 22 స్థానాలు నేషనల్ హైవే 65 పరిధిలోకి వస్తాయని పేర్కొన్న కలెక్టర్, ఇక్కడ ప్రమాదాలు జరగకుండా రంబుల్ స్ట్రిప్స్ మరియు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎన్హెచ్ 65 అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా, జిల్లా ఆర్డీవో ఈ 20 మిగిలిన స్థలాలను ఎన్హెచ్ అధికారులతో కలిసి క్షేత్ర పరిశీలన చేసి నివేదిక అందించాలని సూచించారు.రౌజుల రోడ్లకు సంబంధించిన చర్యలలో, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని, పట్టణ మరియు ఇంటర్నల్ రోడ్లకు తాత్కాలిక ప్యాచ్‌లు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులకు అప్రమత్తంగా ఉండేందుకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత, నేషనల్ హైవేస్ 365, 65 మేనేజర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రజలకు మార్గదర్శకం

* పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**వారధి న్యూస్, హైదరాబాద్:** భూమి, భుక్తికోసం సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం, రవీంద్ర భారతీలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టినట్లు ఆయన వెల్లడించారు.నిరాశ నిస్పృహల్లో చిన్న విషయాలకు బలిదానాలు చేస్తున్న వారు చాకలి ఐలమ్మ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా జీవించాలని మంత్రి సూచించారు. ఎక్కడ అన్యాయం జరిగితే పోరాడాలని పిలుపునిచ్చారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వేల కోట్ల రూపాయాలను లూటీ చేసినందుకు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, బస్వరాజు సారయ్య, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జీ. నిరంజన్, మహిళా కమిషన్ సభ్యురాలు శ్వేత ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## మిర్యాలగూడలో ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కోసం చర్యలు

**వారధి న్యూస్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) నాయకత్వంలో, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమానికి సంబంధించి గురువారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం, ప్లాస్టిక్ కవర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ యాజమాన్యంతో పాటు హోల్ సేల్ మరియు రిటైల్ అమ్మకందారులతో జరిగింది.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రించాల్సిన అవసరంపై ప్రస్తావించారు. హానికలిగించే కవర్స్ వాడకాన్ని తగ్గించేందుకు, వాటి అమ్మకాలను తగ్గించడం అవసరమని పేర్కొన్నారు.పర్యావరణానికి హాని కలగకుండా భూమిలో సులువుగా కరిగిపోయే కంపోస్టబుల్ కవర్ల తయారీ మరియు అమ్మకాలు చేయడం ద్వారా ప్లాస్టిక్ కవర్స్ పై నియంత్రణ సాధించవచ్చని సూచించారు. అక్టోబర్ 2 నుండి, గాంధీ జయంతి సందర్భంగా, మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తేదీ నుండి, మిర్యాలగూడ నియోజకవర్గంలో కేవలం కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే కనిపించాలనే లక్ష్యాన్ని వారు పెట్టుకున్నారు. హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ ఏ వ్యాపారి అమ్మినా, కొన్నా వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఐటీసీ వావ్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం భాగంగా గురువారం ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాబోయే తరానికి ఆరోగ్యంగా ఉండే పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి. మనం పీల్చే శ్వాసను శుభ్రంగా చేసుకోవాలంటే, మొక్కలు నాటడం ఒక అవసరం" అని అన్నారు.అతను భద్రాచలం పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలి. మనం మన పర్యావరణాన్ని రక్షిస్తే, ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుంది. చెట్లు నరికివేయడం, మొక్కలు నాటకపోవడం, ప్లాస్టిక్ వాడటం వల్ల కాలుష్యం పెరుగుతుంది, దీని వల్ల క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగి మరణాలు అధికమవుతున్నాయి" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ వావ్ సంస్థ కోఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామ పంచాయతీ సూపర్వైజర్లు సంధ్య, జగదీష్, నిఖిలేష్, ఎం. మనోహర్, రమేష్ నాగేంద్ర, బీమపాక మనోహర్ సిఆర్పీ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు గొప్ప కృషి చేయాలని దృష్టి సారించారు.

## రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**వారధి న్యూస్, సంగారెడ్డి:** జిల్లాలో వివిధ ప్రాంతాలలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని గృహ నిర్మాణ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ప్రస్తుతానికి కట్టుబడి పూర్తికావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అన్నారు.నారాయణఖేడ్ డివిజన్లోని జూకల్ శివారు గ్రామంలో మరియు జహీరాబాద్ డివిజన్ హోతి. కె గ్రామంలోని రెండు పడక గదుల ఇండ్ల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ కోరారు.ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కు పంపాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ మేనేజర్ శ్రీనివాస రావును ఆదేశించారు.అంతేకాక, జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు మరియు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.అంగన్వాడి బిల్డింగ్స్ లో టాయిలెట్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు.మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, మహిళా క్యాంటీన్లు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం, జిజిహెచ్, ఇంకా జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని ఆయన సూచించారు.మునిపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్, ఎంపీడీవో కార్యాలయం, రైతు వేదికల వద్ద ఉపాధి హామీ పథకంలో సిసి రోడ్లు నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈ జగదీష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి జ్యోతి, పి డి మెప్మా అధికారిణి గీత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి అధికారులు మరియు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి కింద పడి మహిళ మృతి



**వారధి న్యూస్, మాడుగులపల్లి:** మాడుగులపల్లి మండలంలోని కల్వలపాలెం గ్రామ శివారులో గురువారం జరిగిన దుర్ఘటనలో, ఒక ట్రాక్టర్ పై నుండి కింద పడి ఓ మహిళ మృతి చెందగా, మరొక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రస్తుతం అందించిన వివరాల ప్రకారం, నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండలం పరిధిలోని పాములపహాడ్ గ్రామానికి చెందిన దొంతగాని శైలజ (30) మరియు మరొక మహిళ, తాము కలిసి పనిచేసే కూలీలతో కలిసి గురప్పగూడెం గ్రామ శివారులో ఉన్న కాంపల్లి మైసమ్మ వద్ద మొక్కు తీర్చుకోవడానికి ట్రాక్టర్ ద్వారా బయలుదేరారు.మొక్కు తీర్చుకొని తిరుగుతున్న సమయంలో, రాత్రి 7:30 గంటల ప్రాంతంలో కల్వలపాలెం గ్రామ శివారులో పాలేరు వాగు పై నిర్మించిన కొత్త బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ కి లైట్స్ రాకపోవడంతో, స్పీడ్ బ్రేకర్ చూసి బ్రేక్ వేయగానే, ట్రాక్టర్ ఇంజిన్ పై కూర్చున్న ఇద్దరు మహిళలు ఒక్కసారిగా రోడ్డు పై పడిపోయారు. ఈ ఘటనలో, శైలజ ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందగా, నాగమణి అనే మహిళకు తీవ్ర గాయాలు వచ్చాయి.నాగమణిని 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. శైలజ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## ఓపెన్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

**వారధి న్యూస్, వికారాబాద్:** అక్టోబర్ 3 నుండి 9 వరకు జిల్లాలో జరగనున్న ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ పరీక్షలకు సంబంధించి, జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అధికారులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గురువారం, అదనపు కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ వివరాలపై మాట్లాడుతూ, జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పదవ తరగతి కోసం జడ్ పి ఎచ్ ఎస్ బాలుర స్కూల్ వికారాబాద్ సెంటర్ వద్ద 166 మంది విద్యార్థులు, ఇంటర్‌కి సంబంధించి జడ్ పి ఎచ్ ఎస్ బాలికల స్కూల్ వికారాబాద్ సెంటర్ వద్ద 150 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు.

పరీక్షలు ఉదయం 9:30 నుండి 12:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2:30 నుండి 5:00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు మరియు విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్ష సమయంలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటలలోపు వారు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు వైద్య సేవలు అందించేందుకు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఇ ఓ రేణుక దేవి, సంజీవ్ రెడ్డి ఎస్ ఇ ఎలక్ట్రిసిటీ, ఆర్ టి సి మేనేజర్ అరుణ, అబ్దుల్ అఫీజ్ ఎస్ ఐ, పద్మా రావు, రామ్ రెడ్డి, నాగ మల్లేశ్వర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్

# తన ఫేవరెట్ డైరెక్టర్‌తో సామ్ ఫోజ్



రాజ్ అండ్ డీకేతో బ్యాక్ టు బ్యాక్ వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది సమంత రూత్ ప్రభు. `ఫ్యామిలీమ్యాన్ 2`లో రాజీ పాత్రతో సమంతకు బిగ్ టర్నింగ్ పాయింట్ ని ఇచ్చారు ఈ దర్శకద్వయం. దీంతో వరుసగా సామ్ వారితో కలిసి పని చేస్తోంది. సిటాడెల్: హనీ బన్ని స్ట్రీమింగుకి రెడీ అవుతోంది. ఇంతలోనే రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ కోసం రాజ్ అండ్ డీకేతో కలిసి పని చేస్తోంది సమంత. ప్రస్తుతం సామ్ తన ఫేవరెట్ దర్శకులతో కలిసి బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో హనీ బన్నీ గ్రాండ్ ప్రీమియర్‌కు ముందు ప్రత్యేక ప్రదర్శనకు హాజరు కావడానికి సమంత లండన్‌కు వెళ్లింది. తాజాగా దర్శకుడు రాజ్, రచయిత సీతా ఆర్ మీనన్‌తో కలిసి ఉన్నప్పటి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఫోటోలో సమంత రాజ్ - సీతతో కలిసి నవ్వుతూ కెమెరాలకు పోజులిచ్చింది. ముగ్గురి మధ్య పిక్చర్ పర్ఫెక్ట్ మూవ్ మెంట్ ఇది. లండన్‌లో జరిగిన ఈవెంట్ లో వీరంతా చాలా సందడి చేసారు. ఈవెంట్ నుంచి సమంత తన కొత్త స్లిమ్మింగ్ రూపాన్ని రివీల్ చేసే చాలా సోలో ఫోటోలను కూడా పోస్ట్ చేసింది. షీర్ నెక్‌లైన్‌తో రూపొందించిన జంప్‌సూట్ సామ్ రూపానికి గ్లామ్ ని అద్దింది. లండన్ లో జరిగిన కార్యక్రమంలో సమంతతో పాటు ప్రియాంక చోప్రా, మటిల్డా తదితరులు పాల్గొన్నారు. వరుణ్ ధావన్ ఈవెంట్ లో కనిపించలేదు. కానీ రాజ్ అండ్ DK, రస్సో బ్రదర్స్ సహా సిటాడెల్ మొత్తం టీమ్ హాజరయ్యారు. సిటాడెల్: హనీ బన్నీ, నవంబర్ 7 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం ప్రారంభమవుతుంది. ఇది ప్రియాంక చోప్రా -రిచర్డ్ మాడెన్ నటించిన అమెరికన్ స్పై యాక్షన్ టెలివిజన్ సిరీస్ కి భారతీయ స్పిన్-ఆఫ్. మునుముందు సీక్వెల్స్ ను మేకర్స్ కొనసాగించనున్నారు.



## మహేష్ మూవీ అప్‌డేట్

సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో భారీ పాన్ వరల్డ్ మూవీకి సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నటీనటుల ఎంపికను రాజమౌళి ఇప్పటికే ప్రారంభించారు. కొన్నాళ్ల క్రితం రాజమౌళి ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఇండోనేషియా నటి చెల్సియా ఇస్లాన్‌ను లాక్ చేసాడని గుసగుసలు వినిపించాయి. ఇప్పటికే రాజమౌళి చెల్సియాపై స్క్రీన్ టెస్ట్ కూడా చేశారని టాక్ వినిపించింది. చెల్సియా అమెరికాలో జన్మించిన ఇండోనేషియా నటి. ఆమె 2014 నుండి 2017 వరకు ప్రసారమైన పాపులర్ సిట్‌కామ్ టెటాంగా మాసా గిటులో తన పాత్రతో పాపులరైంది. 2015 నుండి 2018 వరకు వరుసగా నాలుగు ఇండోనేషియన్ ఛాయిస్ అవార్డులను గెలుచుకుంది. ఈ భామకు ప్రపంచవ్యాప్తంగా గొప్ప పాపులారిటీ ఉంది. అందుకే రాజమౌళి చెల్సియాను ఫైనల్ చేసారని కథనాలొచ్చాయి. అంతేకాదు.. ఫారెస్ట్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో ముగ్గురు అంతర్జాతీయ భామలు కథానాయికలుగా నటించేందుకు ఆస్కారం ఉందని తాజాగా గుసగుస వినిపిస్తోంది. చెల్సియాతో పాటు మరో ఇద్దరిని ఎంపిక చేయాల్సి ఉందిట. ఈ వార్త ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. కానీ ఇది ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్‌గా మారింది.



## పవర్‌ఫుల్ 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నోవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్టు, లుంగీ ధరించి జీపుపై కూర్చొని పవర్ ఫుల్ గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్.